# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906,తేది.17-09-2001 )

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్,

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500 027. సెల్. 9440064440


సర్క్యులర్ నెం.20/2023 తేది.08-05-2023

## మేడే శుభాకాంక్షలు

**డియర్ కామ్రేడ్స్,**

మేడే కార్మికుల హక్కులు సాధించిన దినముగా గుర్తింపుయున్నది. పూర్వము కార్మికులు రోజుకు 12 గంటలకు పైగా పని చేసినారు. అది అప్పటి పాలకుల నిర్వాకము. దీనికి వ్యతిరేఖంగా 1886లో అమెరికాలోని చికాగో పట్టణములో కార్మికులు పని గంటలు తగ్గించాలని మే 1 న ఆందోళనకు దిగారు. కానీ అది హింసాయుతంగా మారి కొన్ని వందల మంది కార్మికులు మరణించారు. దీనిని ఉసి గొల్పినారని అప్పటి ప్రభుత్వము 8 మంది కార్మికులను నిర్భందించినది. అందులో నలుగురిని ఉరి తీసారు. ఇద్దరు జైలులో మరణించారు. ఇద్దరికి జీవిత ఖైదీలుగా చేశారు. దీని తరువాత అప్పటి ప్రభుత్వము దిగి వచ్చి రోజుకు 8 గంటల పని చేయాలని నిర్ణయించారు. ఇది 1890 నుండి అమలులోనికి వచ్చింది. ఈ పోరాటాల ఫలితంగా కార్మికులకు కొన్ని హక్కులు వచ్చినవి. కావున 1వ మే ను అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా పరిగణించారు. మన దేశంలో 1923న తమిళనాడులో కా॥ సింగరవేలు గారు మేడే చేయటం ప్రారంభించారు. కానీ ఇప్పుడు పరిస్థితి వేరుగా దాపరించినది. ప్రస్తుత తరుణంలో మన హక్కులను ఒకటి ఒకటిగా తగ్గిస్తున్నారు. కావున మన హక్కులను కాపాడుటకు అందరము కలిసి పోరాడవలసిన సమయం ఆసన్నమైనది. మేడే శుభాకాంక్షలతో స॥కా॥.

2 3 వ వేజ్ రివిజన్ పై తేది. 11-02-2023 న అన్ని యూనియన్‌లు కలిసి మంత్రి గారికి ఉత్తరము వ్రాసారు. రెండు నెలలు కావస్తుంది. కానీ వారి నుండి సమాధానము లేదు. ఈ మధ్యలో బి.ఎస్.ఎన్.ఎల్.కు రూ. 750 కోట్లు ఆదాయము వచ్చిందని తెలిసింది. కాని మేనేజ్‌మెంట్ స్పందించుట లేదు. 3వ వేజ్ రివిజన్ గూర్చి కేంద్ర యూనియన్ తన వంతు కృషి చేస్తునే యున్నది. వేచిచూడాలి.

3. తేది. 04-04-2023న కా॥ ఒ.పి. గుప్తా గారి 101 వ జన్మదినాన్ని పురస్కరించుకొని సర్కిల్ యూనియన్, హెచ్.టి.డి. యూనియన్, సర్కిల్ ఆఫీస్, కమ్మం మరియు వరంగల్‌లలో జన్మదిన వేడుగలు జరిగినవి. వాటికి హాజరైన వారందరికి ధన్యవాదములు.

4. 14-04-2023 న డా॥ బాబా సాహెబ్ గారి 132వ జయంతి సందర్భంగా సర్కిల్ ఆఫీసు వారు యూనియన్ ఆఫీసులో బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతిని ఘనంగా నిర్వహించారు. వారికి ధన్యవాదములు.

5. గ్రూపు హెల్త్ ఇన్సూరెన్స్ సమావేశము తేది. 19-04-2023న జరిగింది. ఇప్పుడున్నది ఈ నెలతో ముగుస్తున్నది. తిరిగి రెన్యువల్ చేసుకోవాల్సియున్నది. దానికి ఓరియంటల్ ఇన్సూరెన్స్ వారు పాత ప్రపోజల్‌ను కాదని 58% + 18% జి.ఎస్.టి.తో కలిపి క్రొత్త ప్రపోజల్ ఇచ్చారు. దీని వల్ల 13594 ల ప్రిమియమును 21479 గా సూచించారు. అదే విధంగా 21876గా యున్నదానిని రూ. 42631 గా సూచించారు. దీనికి గుర్తింపు కలిగిన యూనియన్‌లు ఒప్పుకోలేదు. ప్రిమియన్ ఎక్కువగా పే చేయుట సరికాదని, క్రొత్తగా టెండర్ లు పిలవాలని తెలియచేశారు. 3, 4 దఫాలుగా చర్చలు జరిగిన ఫలితము లేదు. లేనిచో ప్రస్తుతమున్న బి.ఎస్.ఎన్.ఎల్. ఎం.ఆర్.ఎస్.ను బలోపేతము చేయాలని సూచించారు. మేనేజ్‌మెంట్ వాబుబుకు వేచి చూస్తున్నారు.

6. 24/25 -04-2023 న తెలంగాణలోని ఎస్.ఎస్.ఎ. అధికారుల మీటింగ్ జరిగింది. ఇప్పుడున్న సి.జి.ఎం. గారు యూనియన్‌ల ప్రతినిధులను కూడా పిలిచారు. ఇది మంచి పరిణామము. సి.జి.ఎం. గారికి ధన్యవాదములు. ఎన్.ఎఫ్.టి.ఇ. నుండి కా॥ జి. క్రిష్ణారెడ్డి ఎ.సి.ఎస్. గారు రెండు రోజులు సమావేశాలకు హాజరైనారు. మరియు వారు ముఖ్యంగా క్వార్టర్స్ మరియు ల్యాండ్ మానిటైజేషన్ పై మాట్లాడినారు. వారికి సర్కిల్ యూనియన్ ధన్యవాదములు తెలియజేస్తుంది.

7. తేది. 19-04-2023న 12వ స్పోర్ట్స్ & కల్చరల్ బోర్డు సమావేశము కార్పోరేట్ ఆఫీసులో జరిగింది. దానికి ఎన్.ఎఫ్.టి.ఇ. నుండి కా॥ విక్రమ్ కుమార్ (బీహార్) గారు హాజరైనారు. దానిలో ముఖ్యంగా స్పోర్ట్స్ పర్సన్స్ యొక్క క్యారియర్ ప్రోగ్రేషన్ తేది. 01-05-2019 నుండి ఇవ్వాలని, స్పోర్ట్స్ కోటాలో రిక్రూట్ అయిన వారికి పై టోర్నమెంట్లలో పాల్గొనటానికి ప్రతి రోజు ప్రాక్టీస్ గురించి 2 గం॥ల పర్మిషన్ ఇవ్వాలని, స్పోర్ట్స్ పర్సన్‌ల టి.ఎ., డి.ఎ.లను పెంచాలని, సర్కిల్‌లకు ఇచ్చే స్పోర్ట్స్ గ్రాంట్‌ను ను పెంచాలని, ఇదే విధంగా స్పోర్ట్స్ పర్సన్‌లకు ఇచ్చే రెఫ్రెష్‌మెంట్‌ను రూ. 24/- నుండి రూ. 50/-కు పెంచాలని, మెమోంటోస్‌కు ఇచ్చే రూ. 240 లను రూ. 300లుగా చేయాలని, ట్రోఫీల గూర్చి పెట్టే ఖర్చును రూ.24,000 నుండి రూ. 30,000లకు పెంచాలని, బ్రేక్ ఫాస్ట్‌కు ఇచ్చే రూ. 75 లను రూ. 100కు పెంచాలని, ఇతర ఖర్చులకు ఇచ్చే మొత్తంను రూ. 30,000 నుండి రూ. 40,000కు పెంచాలని కోరారు. నేషనల్ / ఇంటర్‌నేషనల్ లలో మెడల్స్ వచ్చిన వారికి ప్రమోషన్‌లు ఇవ్వాలని కోరారు. ఇప్పుడున్న ఆటలు కాకుండా క్రొత్త వాటిని కూడా చేర్చాలని చెప్పారు. టోర్నమెంట్‌లు నిర్ణయించే తేదీలు అడ్వాన్స్‌గా తెలియజేయాలని కోరారు. కావున మినిట్స్ రిలీజ్ అయిన తరువాత వివరాలు తెలియగలవు.

8. మేడేను పురస్కరించుకొని సర్కిల్ యూనియన్, హెచ్.టి.డి. సర్కిల్ ఆఫీస్, సరూర్‌నగర్, అదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, కరీంనగర్, నల్గొండ మరియు ఖమ్మంలలో మన జండాను ఎగురువేశారు. ఈ కార్యక్రమాలలో సర్కిల్ అధ్యక్షులు, జిల్లా కార్యదర్శులు, సర్కిల్ కార్యవర్గ సభ్యులు చాలా మంది కార్మికులు మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. వారికి పేరు పేరున ధన్యవాదములు తెలియచేస్తున్నాను.

9. రాజకీయ పార్టీలకు చందాలు ఇచ్చారనే నెపంతో డి.ఒ.టి. (కేంద్ర ప్రభుత్వము) పోస్టల్ లో మెజారిటీ కలిగిన ఎన్.ఎఫ్.పి.ఇ., ఎ.ఐ.పి.ఇ.యు. యూనియన్‌ల గుర్తింపును గద్దు చేసింది. దీనిని సర్కిల్ యూనియన్ తీవ్రంగా ఖండిస్తున్నది. దీనిని బట్టి మనము అర్థం చేసుకోవచ్చు కార్మికులను కాలరాయటానికి ప్రభుత్వాలు ఎలాంటి చర్యలకు పూనుకుంటాయో గుర్తించాలి.

10. ఇ.పి.ఎఫ్.ఒ., ఆఫీసు వారు హైయర్ పెన్షన్‌కు ఇచ్చే ఆప్షన్ తేదీ 26-06-2023 వరకు పొడిగించినది. దాని గడువు తేది. 03-05-2023 వరకు యుండేది గమనించాలి.

11. కా॥ ఎం. శ్రీనివాస్ జె.ఇ. హుస్నాబాద్ గారు రూ. 5,000/-లు సర్కిల్ యూనియన్‌కు విరాళంగా ఇచ్చారు. వారికి ధన్యవాదములు.

(ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.**